# గ్రూప్ 2 పరీక్షల్లో 'సిపిఐ' ప్రశ్న

**ప్రజాపక్షం/ఖమ్మం :** గ్రూప్ 2 పరీక్షల్లో భాగంగా సోమవారం జరిగిన నాల్గవ పేపర్‌లో తెలంగాణ ఉద్యమ చరిత్ర, ఏర్పాటు గురించి అడిగిన ప్రశ్నలో సిపిఐకి సంబంధించిన ఒక ప్రశ్న పలువురిని ఆకట్టు కుంది. 147వ ప్రశ్నగా ఎ. సిపిఐ తొలుత సమైక్యాంధ్రాను సమర్ధించింది బి. సిపిఐ నాయకుడు కె. నారాయణ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కొరతూ జన చైతన్య పాదయాత్రను చేపట్టేను పై వ్యాఖ్యాలలో ఏది, ఏవి సరైనది అంటూ నాలుగు ఆప్షన్లు ఇచ్చారు. ఇవి రెండు సరైనవి అన్నది సరైన సమాధానం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సంబంధించి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తొలుత సమైక్యాంధ్రాను సమర్ధించింది. విశాలాంధ్రలో ప్రజా రాజ్యం అన్న నినాదాన్ని తీసుకున్నది. జై ఆంధ్రా ఉద్యమాన్ని కూడా సిపిఐ వ్యతిరేకించింది. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర పరిస్థితి, ప్రజల


147. Consider the following statements...
A. CPI supported Samaikyandhra earlier.
B. CPI leader K. Narayana took up "Jana Chaitanya Pada Yatra" demanding formation of separate Telangana.
Which of the above statements is/are correct ?
(1) Neither A nor B (2) A only (3) B only (4) Both A and B
ఈ క్రింది వ్యాఖ్యలను పరిగణించండి :
A. మొదట్లో సిపిఐ పార్టీ సమైక్య ఆంధ్రను సమర్థించింది.
B. సిపిఐ నాయకుడు కె. నారాయణ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోరుతూ "జన చైతన్య పాదయాత్ర"ను చేపట్టెను.
పై వ్యాఖ్యలలో ఏది / ఏవి సరైనది/వి?
(1) A మరియు B రెండూ కావు (2) A మాత్రమే (3) B మాత్రమే (4) A మరియు B రెండూ

మిగతా 2లో..



www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 17 | డిసెంబర్ | 2024
పేజీలు 8

# పేదలను ఎలా గుర్తిస్తారు..?





**ప్రజాపక్షం/ఖమ్మం :** పేదల ఖాతాల్లో మొదటి విడతగా డిసెంబర్ 28న ఆరువేల రూపాయలు జమ చేస్తామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేసిన ప్రకటనపై పేదల నుంచి హర్షం వ్యక్తమవుతుంది. అదే సమయంలో ఆ ప్రకటన విస్తృత చర్చకు దారి తీసింది. ఇంత వరకు ఈ పథకానికి సంబంధించి అర్హులు ఎవరు, అర్హుల ఎంపికకు ప్రాతిపదిక ఏమిటన్నది తేల్చలేదు. భూమి లేని నిరుపేదలు అన్న ప్రకటన సారాంశంపై విస్తృత స్థాయిలో చర్చ జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న భూమి లేని నిరుపేదలందరి ఖాతాల్లో జమ చేస్తారా లేక తెల్లరేషన్ కార్డు కలిగి ఉన్న కుటుంబాలను

**-భూమి లేని పేదలందరి ఖాతాల్లో రూ.6వేలు జమ చేస్తారా..?**
**-పట్టణ పేదల సంగతేంటి**
**-లబ్ధిదారుల ఎంపిక ప్రాతిపదిక ఏదీ..?**

మిగతా 2లో..

## జిల్లాలో ప్రశాంతంగా
# గ్రూప్ 2 పరీక్షలు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఖమ్మంజిల్లాలో రెండు రోజుల పాటు నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. ఆదివారం, సోమవారం నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షల్లో మొత్తం 28,101 మంది అభ్యర్థులకు గాను 85 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోమవారం ఖమ్మంలోని యూనివర్సిటీ పిజి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తనిఖీ చేశారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. ప్రతి అభ్యర్థికి ప్రత్యేకంగా ఓఎంఆర్ షీట్‌లను పబ్లిక్ సర్వీస్ కమిషన్ తయారు చేసిందని కలెక్టర్ తెలిపారు. పరీక్షలకు అభ్యర్థి రాకపోయిన సంబంధిత అభ్యర్థి బెంచీపై ఓఎంఆర్ షిట్ పెట్టారో లేదో కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తుతో పాటు కనీస మౌలిక సదుపాయాల కల్పన చేసినట్లు కలెక్టర్ తెలిపారు. వైద్య సిబ్బందిని కూడా కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా జరిగినట్లు కలెక్టర్ తెలిపారు.

## రుణమాఫీపై
# ప్రభుత్వం తప్పుడు ప్రచారం




2లో



**-రైతు భరోసా తక్షణం అమలు చేయాలి**
**-పేదలందరికీ రూ. 12వేలు ఇవ్వాలి**
**-రైతాంగ ఆందోళనలపై నిర్బంధం ఎత్తివేయాలి**
**-రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం**
**-తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ధర్నాలు**

# నిర్మించారు.. రక్షణ మరిచారు...



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరులోని సాగర్ కాల్వ కట్ట వద్ద గత ఐదు సంవత్సరాల క్రితం డబల్ బెడ్ రూమ్ లు సుమారుగా 96 నిర్మించి ప్రజలకు పంపిణీ చేశారు. మంచినీటి సౌకర్యం రోడ్డు ఏర్పాటు చేశారు గత కలెక్టర్ వి.పి గౌతమ్ కాల్వకట్టపై ఇనుప కంచ రక్షణగా ఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇస్తూ అధికారులకి నేరుగా తెలియ పరిచారు. కాలువ వెంట ఉన్న 96 గృహాలు వారు అను నిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటారు. ఆ సమయంలో జరగరాని ప్రమాదం జరిగి కాలువలో పడిపోతే ప్రమాదం జరిగి ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉందని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చిన కూడా నేటికీ నాలుగు సంవత్సరాలు అయినా కూడా పంచాయతీ అధికారులు సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోకుండా రక్షణను గాలికి వదిలేశారు. కుటుంబాల్లో క్రమశిక్షణ తప్పి చిన్న వివాదాలు జరిగితే ఆగ్రహం గుర్రై ఆత్మహత్యకు నీటిలో దూకే అవకాశం ఉందని మరియు వాహనాలు కూడా తిరుగుతూ ఉంటాయని అదుపు తప్పే అవకాశం ఉందని ఆనాడు అధికారులు ఆలోచించి అధికారులకు తెలియపరచినా రక్షణను గాలికి వదిలేశారు. కల్లూరు టూ మధిర బ్రాంచ్ సాగర్ కాలువ పై సుమారు అర కిలోమీటర్ మేర ఇనుప కంచె ఏర్పాటు చేసి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రమాదాలు కాకుండా పలు జాగ్రత్తలకు రక్షణకంచ ఏర్పాటు చేయాలని స్థానిక డబల్ బెడ్ రూమ్ వాసులు గ్రామపంచాయతీ, మండల శాఖ అధికారులను

**కలెక్టర్ ఆదేశాలు బుట్ట దాఖలు**

మిగతా 2లో..

# పేదలను ఎలా గుర్తిస్తారు..?

(మొదటిపేజీ తరువాయి)

లబ్దిదారులుగా ఎంపిక చేస్తారా అన్నది కూడా తేలాల్సి ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో తెల్లరేషన్‌కార్డులలో జరిగిన అవినీతి కారణంగా ఆర్థికంగా బలమైన కుటుంబాలకు కూడా తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయి. కాబట్టి తెల్లరేషన్ కార్డుదారు లందరికి ప్రభుత్వం అందించే రూ.12వేల ఆర్థిక చేయూత పథకానికి లబ్దిదారులుగా ఎంపిక చేసే అవకాశం లేదు. భూమి లేని నిరుపేదలంటే భూమి లేని వారిలో కూడా సంపన్నులు ఉండి ఉండవచ్చు. కాబట్టి 10 రోజుల్లో లబ్దిదారులను ఎంపిక చేయాల్సిన ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం నిబంధనలను విడుదల చేయాల్సి ఉంది. కొంత మంది ఇటీవల ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో భూమి లేదని చెప్పిన వారందరికీ ఎంపిక చేస్తారన్న ప్రచారం జరుగుతుంది. భూమి లేని వారు భూమి లేదని చెప్పినంత మాత్రాన ప్రభుత్వం ధృవీకరిస్తుందా అన్నది తేలాల్సి ఉంది. మొత్తంగా డిసెంబర్ 28న ప్రభుత్వం జమ చేయనున్న ఆరువేల రూపాయల నగదు గురించి విస్తృత చర్చ సాగుతుంది. గ్రామీణ పేదలకు సంబంధించి భూమి లేని వారని ప్రచారం జరుగుతుండగా ఇదే సమయంలో పట్టణ పేదల సంగతేమిటన్న చర్చ తెరపైకి వచ్చింది. గడిచిన దశాబ్ద కాలంలో వ్యవసాయ రంగంలో వచ్చిన ఒడిదుడుకులు పట్టణీకరణ వేగవంతానికి దారితీశాయి. గ్రామీణ పేదలు చిన్న సన్నకారు రైతులు పెద్ద సంఖ్యలో పట్టణాలకు తరలివచ్చారు. బజారు కూలీలు మొదలుకుని వివిధ వృత్తుల్లో వివిధ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. వీరందరూ దాదాపుగా రెక్కాడితే కాని డొక్కాడని స్థితిలో ఉన్నారు. మరి భూమిలేని నిరుపేదలంటూ గ్రామీణ పేదలను లెక్క వేస్తున్న ప్రభుత్వం పట్టణ పేదల ఎంపికకు సంబంధించి ఎటువంటి ప్రాతిపదికను రూపొందిస్తుందన్న దాని కోసం పట్టణ పేదలు ఎదురు చూస్తున్నారు. మొత్తంగా భట్టివిక్రమార్క ఆరు వేల రూపాయలు ఖాతాల్లో వేస్తామన్న ప్రకటన హర్షణీయంతో పాటు లబ్దిదారులు ఎవరన్న దానిపై వారి వారి స్థాయిల్లో చర్చ సాగుతుంది. మరో 10 రోజుల్లో అమలు కాబోతున్న ఈ పథకానికి సంబంధించి అధికార యంత్రాంగం త్వరలో ఒక ప్రకటన విడుదల చేయవచ్చునని తెలుస్తుంది.

# రుణమాఫీపై ప్రభుత్వం తప్పుడు ప్రచారం

**ప్రజాపక్షం/ఖమ్మం :** రైతు రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని రెండు లక్షల లోపు రుణాలున్న రైతుల్లో ఎక్కువ మందికి మాఫీ జరగలేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల మంది రైతులుంటే అందులో 50 శాతం మందికి మాత్రమే రుణ మాఫీ జరిగిందని రెండు లక్షల లోపు ఉన్న రైతుల్లో కూడా వివిధ కారణాలతో మాఫీని నిలుపుదల చేశారని ఆయన తెలిపారు. తెలంగాణ రైతు సంఘం పిలుపు మేరకు సోమవారం ఖమ్మంజిల్లా వ్యాప్తంగా మండల కేంద్రాల వద్ద ధర్నాలు నిర్వహించారు. ఖమ్మం రూరల్, అర్బన్ మండల కేంద్రాల వద్ద జరిగిన ఆందోళనల్లో పాల్గొన్న హేమంత రావు మాట్లాడుతూ పాసుపుస్తకాలు లేవని కుటుంబ సభ్యుల సంఖ్య సరిపోలేదని రుణమాఫీని నిలుపుదల చేశారని మరణించిన రైతులకు సంబంధించి రుణమాఫీ జరగలేదన్నారు. నాల్గవ దఫా మూడువేల కోట్ల రుణమాఫీ చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇంకా రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం ఉరిస్తుందని అమలుకు వాయిదాలు పెడుతుందని ఆరోపించారు. ఏడాది కాలంగా రైతు భరోసా లేదని నవంబర్, డిసెంబర్ అంటూ వాయిదాలు వేసి ఇప్పుడు సంక్రాంతి అంటున్నారని రైతు భరోసాను రైతుల ఖాతాల్లో వెంటనే జమ చేయాలన్నారు. రైతు బీమా అమలు చేయడంతో పాటు వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించాలని రైతు సంఘం డిమాండ్ చేస్తుందని హేమంతరావు తెలిపారు. ధాన్యం, పత్తి కొనుగోళ్లలో అధికార యంత్రాంగం నిర్లక్ష్యం వహిస్తుందని దీనిపై తగు చర్యలు తీసుకోవాలని తేమ పేరుతో కొర్రీలు పెడుతున్నారని వారు తెలిపారు. దేశ వ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతున్నారని ఢిల్లీ సరిహద్దుల్లో జరుగుతున్న రైతాంగ పోరాటం పై బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, లాఠీ చార్జీలు చేయడం నిలిపివేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. నూతన సాగు చట్టాలను దొడ్డిదారిన అమలు చేసే ప్రయత్నాలను విరమించుకోవాలని, రైతాంగ ఉద్యమాలకు సంబంధించి నమోదైన కేసులన్నింటిని తక్షణమే ఎత్తివేయాలని, అమరణ నిరాహార దీక్ష చేస్తున్న రైతులను తక్షణం ఉపసంహరింపజేయాలని హేమంతరావు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 28 నుండి అమలు చేయనున్న ఆర్థిక చేయూత పథకాన్ని భూమి లేని ప్రతి పేదవానికి అందించేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణ, గ్రామీణ పేదలందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలన్నారు. ఖమ్మం రూరల్, అర్బన్ తహసీల్దార్లకు సమస్యలతో కూడిన వినతి పత్రాలను అందజేశారు. ఖమ్మం రూరల్ మండల కార్యాలయం ఎదుట జరిగిన ఆందోళనలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, రైతు సంఘం నాయకులు మిడికంటి చిన్నవెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, పొసంగుల చందర్‌రావు, బానోత్ రాంకోటి, మిడికంటి పెద్ద వెంకటరెడ్డి, మామిడి సుదర్శన్, వెన్నం భాస్కర్, శ్రీనాథరెడ్డి, వెంపటి రాము పాల్గొనగా అర్బన్ కార్యాలయం ఎదుట జరిగిన ధర్నాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె జానిమియా, మహ్మద్ సలాం, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, నాయకులు యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఎస్‌కె సైదా, పోటు పూర్ణచందర్‌రావు,జ్వాలా నర్సింహారావు, ప్రతానపు రామనాథం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు
# గ్రామస్తుల మన్ననలు పొందడం అభినందనీయం




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఉపాధ్యాయులు పని చేసే చోట గ్రామస్తుల మన్ననలు పొందడం ఎంతో అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. సోమవారం రఘునాథపాలెం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి ఇటీవల పదవి విరమణ పొందిన వేమిశెట్టి మోహన్ దాస్, పాఠశాలలో విధులు నిర్వహిస్తూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు రాయల నర్సింహారావు, నల్లమల నర్మదలను గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వీరకుమారి అధ్యక్షతన రైతు వేదికలో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయులు వేమిశెట్టి మోహన్‌దాస్ తో పాటు ఉపాధ్యాయులు రాయల నర్సింహారావు, నల్లమల నర్మద లు అనేక సంవత్సరాలుగా గ్రామంలోని పాఠశాలలో విధులు నిర్వహిస్తూ విద్యార్థుల అభ్యున్నతితో పాటు పాఠశాల అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. పాఠశాలలో హాజరు శాతాన్ని పెంచేందుకు వారు ఎంతో కృషి చేశారని తెలిపారు. విద్యార్థులు పాఠశాలకు రాకపోతే స్వయంగా వారు వారి వారి ఇండ్లకు వెళ్లి కారణాలు తెలుసుకునే వారని, దూర ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులను ఆటోల ద్వారా స్వయంగా వారు ద్విచక్ర వాహనాలపై తీసుకు వచ్చేవారని తెలిపారు. విధుల పట్ల ఎంతో అంకితభావంతో పనిచేసిన వారు పదవి విరమణ, బదిలీపై వెళ్లడం ఎంతో బాధాకరమన్నారు. వారు చూపిన మార్గంలో ఇతర ఉపాధ్యాయులు పనిచేసి గ్రామస్తుల మన్ననలు పొందాలని వారు ఆకాంక్షించారు. సన్మాన గ్రహీతలు వేమిశెట్టి మోహన్‌దాస్, రాయల నర్సింహారావు మాట్లాడుతూ విధి నిర్వహణలో తోటి ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తుల సహకారం కూడా మరువలేనిదన్నారు. ఏ సమస్య వచ్చిన స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తమకు అండగా నిలిచారని తెలిపారు. గ్రామస్తులు తమను సన్మానించడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు శాలువలతో ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రావూరి సైదబాబు, మాజీ ఎంపిటిసి యరగర్ల హన్మంతరావు, మాజీ సర్పంచ్ రావెళ్ల మాధవి, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వరరావు, ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కె. శ్రీమన్నారాయణ, స్థానికులు కుతుంబాక సీతారాం, తొలుపునూరి దానయ్య, కోదండరాములు, బానోత్ కిషోర్, అమరనేని వెంకటేశ్వర్లు, కుతుంబాక వెంకటేశ్వర్లు, కుతుంబాక సత్యనారాయణ, తగరం నాగరాజు, గంగవరపు శివరామకృష్ణ, ఆవుల జానకి రాం, పలువురు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 పరీక్షల్లో 'సిపిఐ' ప్రశ్న

(మొదటిపేజీ తరువాయి)

ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ప్రకటించింది. సిపిఐ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న డా॥ కె. నారాయణ భద్రాచలం నుంచి హైదరాబాద్‌వరకు తెలంగాణ సాధన కోసం జన చైతన్య యాత్ర నిర్వహించారు. సిపిఐ తెలంగాణ రాష్ట్రానికి మద్దతునిచ్చిన తొలి జాతీయ పార్టీగా నిలిచింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సిపిఐ అత్యంత కీలక భూమిక పోషించింది. ప్రస్తుత సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు తెలంగాణ రాష్ట్ర సాధన కొరుతూ 700 కిలో మీటర్ల పాదయాత్ర నిర్వహించగా జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి, పల్లా వెంకటరెడ్డి తదితరులు ఆందోళన కార్యక్రమాలకు నేతృత్వం వహించారు. ఖమ్మం జిల్లాలో సిపిఐ ఆధ్వర్యంలో అమరణ నిరాహార దీక్షలు సైతం సాగాయి. పాదయాత్ర, దీక్షల్లో అప్పటి జెడ్పి వైస్ ఛైర్మన్ బొల్లోజు అయోధ్య, సిపిఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, సాబీర్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

# నిర్మించారు.. రక్షణ మరిచారు...

(మొదటిపేజీ తరువాయి)

కోరుతున్నారు. ఈ గృహ సముదాయంలో పేద నిరుపేద వాసులు ఆవాసంగా ఉంటూ తమ అవసరాల కోసం నిత్యవసరాలు కోసం అనేక పనులు కోసం మండల కేంద్రం లో వస్తు పోతూ ఉంటూ ఉంటారు. ఆ సమయంలో జరగరానిది జరిగితే ప్రాణహాని జరుగుతుందని డబల్ బెడ్ రూమ్ వాసులు తెలుపుతున్నారు. కనుక కాల్వ కట్టపై ఇనుప రక్షణ కంచెను ఏర్పాటుచేసి జరగబోయే ప్రమాదాన్ని నివారించాలని కల్లూరు మండలం వాసులు మరియు డబల్ బెడ్ రూమ్ గృహ సముదాయం ప్రజలు ఎంపీడీవో గ్రామపంచాయతీ ఈవో లను కోరుతున్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం చేసేందుకు సిద్ధమైనట్లు వారు తెలిపారు. ఈ విషయమై ఎంపీడీవోను సంప్రదించి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఈవో నాగేశ్వరరావు తెలిపారు.

# సీతారామ ప్రాజెక్టు ఆయకట్టు సర్వే



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి జిల్లాలో సాగులోకి వచ్చే ఆయకట్టుకు సంబంధించిన సర్వే చేపట్టారు. సీతారామ ద్వారా జిల్లాలో సాగునీటిని అందించేందుకు వీలున్న ఆయకట్టు భూములకు సంబంధించి పూర్తి స్థాయి నివేదికను రూపొందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేపట్టింది. అందులో భాగంగా సోమవారం మధ్యప్రదేశ్‌కు చెందిన గ్లోబల్ ఇంజనీరింగ్ ఏజెన్సీ ద్వారా ఖమ్మంలోని నూతన కలెక్టరేట్ సమీపంలోని భూముల్లో సర్వే నిర్వహించారు. సీతారామ ప్రాజెక్టు కు సంబంధించి కాలువలు ఎంత లెవల్‌లో తవ్వకాలు చేపడితే ఆయకట్టుకు సాగునీరు అందుతుంది అనే దానిపై సర్వే చేస్తున్నట్లు సర్వే బృందం సభ్యులు తెలిపారు. సీతారామ ప్రాజెక్టుకు సంబంధించి జిల్లాలోని అన్ని ప్యాకేజీలలో ఈ సర్వే జరుగుతున్నట్లు వారు తెలిపారు. సర్వేకు సంబంధించిన వివరాలను తమ ఏజెన్సీ ద్వారా ప్రభుత్వానికి నివేదిక రూపంలో అందించనున్నట్లు బృందం సభ్యులు తెలిపారు.

# దేవాలయం అభివృద్ధికి పాటుపడుతాం..



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** దేవాలయం అభివృద్ధికి తాము పాటుపడుతామని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం నూతన పాలకవర్గ సభ్యులు పేర్కోన్నారు. మండలం లోని మంద్రాజుపల్లి లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్తానం చైర్మన్ గా బొర్రా కృష్ణారావు, సభ్యులు గా తుమ్మా ఉపేందర్‌రావు, నెల్లూరి రంగనాయకమ్మ, జిల్లా ఉపేందర్, గుండు వెంకన్న లు సోమవారం ప్రమాణాస్వీకారం చేశారు. వీరి చేత దేవాదాయ శాఖ ఇన్సెపెక్టర్ అనిల్‌కుమార్, శ్రీకాంత్ లు ప్రమాణాస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.దేవాలయం అభివృద్ధి కి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కోన్నారు. అనంతరం నూతన కమిటిని పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ సీతారాములు, జెర్రిపోతుల అంజిని, బచ్చలకూరి నాగరాజు, బోయిన వేణు, యడవల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు అభినందనలు



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** మండల కేంద్రంలోని దంపతులు హత్య కేసు ను చేదించిన పోలీసులకు వాసవి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు పసుమర్తి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. మండల కేంద్రంలో సోమవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు...నేలకొండపల్లి లో ఆర్యవైశ్యల దంపతుల హత్య కేసు ను తక్కువ సమయంలో చేధించినందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సీపీ సునీల్‌దత్, ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ సంజీవ్, ఎస్సై సంతోష్, మరియు ప్రత్యేక బృందంలో పాల్గొన్న ప్రతీ టీమ్ కానిస్టేబులకు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. పోలీసులు సూచనలు పాటించాలని కోరారు. అపరిచిత వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఇళ్ల ను అద్దె కు ఇచ్చే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతీ ఒక్కరూ సీసీ కెమేరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# 26న సిపిఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి

**-ప్రజాసమస్యలపై దశలవారీ ఆందోళన**
**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి**




**ప్రజాపక్షం/చింతకాని :** డిసెంబర్26న సీపీఐ శతజయంతి సందర్భంగా ఖమ్మం నగరంలో నిర్వహించే భారీ ప్రదర్శనలో కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్రసమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు.సోమవారం సీపీఐ మండల పార్టీ కౌన్సిల్ సమావేశం కూచిపుడి రవి అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో జమ్ముల జితేందర్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ పార్టీ 100వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ఖమ్మంలో భారీ ప్రదర్శన ,రెడ్‌షర్ట్ వాలింటర్ల కవాతు,బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు.పార్టీ శత వసంతాల సందర్భంగా అన్ని గ్రామల్లో పతాకావిష్కరణ తో పాటు పార్టీ గత చరిత్రను ,పార్టీ సాధించిన పోరాట విజయాలను నేటి తరాలకు తెలియజేయాలన్నారు.ఈ నెల 30న శతజయంతి రాష్ట్ర స్థాయి ప్రారంభ సభ నల్గొండలో జరుగుతందని ఈ సభకు మండల పార్టీ కార్యవర్గం తప్పకుండా హాజరావాలన్నారు. మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ కార్మిక రైతు,ప్రజావ్యతిరేక విధానను అవలంభిస్తూన్నారన్నారు. బీజేపీ మతం పేరుతో ఉన్మాదం సృష్టిస్తుందన్నారు.సీపీఐ మద్దతుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికల హామీలను విస్మరిస్తుందన్నారు.ప్రజా వ్యతిరేకత పెరగక ముందే హామీలు అమలుచేయాలన్నారు. ప్రజావ్యతిరేక విధానాలపై ప్రభుత్వంపై దశల వారీ పోరాటానికి సిద్ధమవుతుందన్నారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకుంటూ స్థానిక సమరానికి సిద్ధమవ్వాలని కోరారు. 26న జరిగే ప్రదర్శనకు మండలం నుంచి 500మందికి తగ్గకుండా తరలిరావాలన్నారు.సమావేశ ప్రారంభంలో ఇటీవల మరణించిన పార్టీ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్,పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి బాల మల్లేష్ మృతికి మండల పార్టీ సంతాపం తెలిపింది. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు,వేపూరి రవీంద్రబాబు,పార్టీ టమండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జున రావు,పార్టీ జిల్లా సమితి సభ్యులు పగిడిపల్లి ఏసు,కూచిపుడి రవి,మార్గం శ్రీను,నాయకులు తాళ్లూరి యాదగిరి,పదిమల వెంకటనర్సయ్య,బాలాజీరావు,గోగుల ఆది,వేముల జానకిరామయ్య,పెరిక ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వినతులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ప్రజావాణిలో వచ్చిన వినతుల సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజతో కలిసి ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఖమ్మం మదీన మసీదు అధ్యక్షులు ఎండి హకీం ముస్తఫా నగర్ ఏరియాలో మైనార్టీలకు ఖబరస్తాన్ ఏర్పాటుకు భూమి కేటాయించాలని దరఖాస్తు చేశారు. కల్లూరు మండలం చెన్నూరు గ్రామానికి చెందిన చింతలపాటి చెన్నారావు మన ఊరు మనబడి పథకం క్రింద తల్లాడ మండలం కుర్నావల్లి జిల్లా పరిషత్ పాఠశాల నందు రూ. 45 లక్షల పనులు చేశానని రూ. 10 లక్షల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని త్వరగా ఇప్పించాలని దరఖాస్తు చేశారు. ముదిగొండ మండలం వల్లభి గ్రామానికి చెందిన కృష్ణవేణి వల్లభి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రంలో టీచర్ పోస్టు ఖాళీ అయిందని ఎస్టి కులస్తురాలైన తనకు అవకాశం ఇప్పించాలని దరఖాస్తు చేశారు. తల్లాడ గ్రామానికి చెందిన ఈలప్రోలు అంజలి ఇందిరమ్మ ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తనకు ఇల్లు ఇప్పించాలని కోరారు. సంబంధిత దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్ సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డివో సన్యాసయ్య, డిఆర్‌వో ఎం. రాజేశ్వరి, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా స్థాయి అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బాలల సదనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** బాలల సదనాన్ని ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని దీనికి సంబంధించిన పనులను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. సోమవారం ఖమ్మం నగరంలోని బాల సదనం భవనాన్ని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాల సదనంలో చేపట్టాల్సిన మరమ్మతు పనులు, పిల్లలకు ఆహ్లాదం కోసం కల్పించాల్సిన ఆట పరికరాల పనులకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాల సదనంలోని స్థలంలో ఉన్న బండలను తొలగించి భూమి చదును చేయించాలని అధికారులకు తెలిపారు. అక్కడ పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేవిధంగా ఊయ్యాల, జారుడు బండ, షటిల్ కోర్టు వంటివి ఏర్పాటు చేయాలని తెలిపారు. బాల సదనం భవనంలో అవసరమైన మరమ్మతు పనులు చేపట్టాలని, గోడలపై ఆకర్షణీయమైన పెయింటింగ్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, బాల సదనం సూపరింటెండెంట్ వరలక్ష్మి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలో రైతుల నిరసన



**ప్రజాపక్షం-నేలకొండపల్లి :** కొనుగోలు కేంద్రం వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలంలోని రాజారాంపేట సోసైటీ ఆధ్వర్యంలో మంగాపురంతండాలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను ఏర్పాటు చేశారు. కేంద్రంలో నిర్వహకులు ఇస్టానుసారంగా కాంటాలు వేస్తున్నారని రైతులు ఆరోపిస్తూ....సోమవారం కేంద్రం వద్ద ఆందోళన కు దిగారు. తేమ శాతం లేకున్నా...వారికి అనుకూలమైన వారి కాంటాలు వేస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా గన్నీ సంచులు కూడ సకాలంలో అందించలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంటాలు ఇష్టానుసారంగా వేస్తున్నారని అన్నారు. రైతులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకుని సోసైటీ చైర్మన్ బాలాజీ వెళ్లి వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. అదే విధంగా సోసైటీ కార్యదర్శి రామకోటయ్య ను వివరణ కోరగా రైతులకు ఇబ్బందులు లేకుండా చూస్తామని పేర్కోన్నారు.

## ఇదేం పాడు పని



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** మున్సిపాలిటి పరిధిలోని రాజీవ్‌నగర్ కాలనీ వాసులకు నీటి సరఫరా అందించే మోటార్ వైర్లను కత్తిరించి సునకానందం పొందుతున్నారు కొందరు ఆకతాయిలు. గత 10 రోజులలో మూడు సార్లు ఈ విధంగా చేసి వాటర్ ట్యాంక్‌కు నీరు ఎక్కకుండా అడ్డుపడుతున్నారు. మొదట సారి జరిగినప్పుడు దొంగలుగా అనుమానించి నిఘా పెట్టడంతో రెండు మూడు రోజులు గమ్మునున్న ఆకతాయిలు అనంతరం నిఘా లేకపోవటంతో తమ చేతలతో సునకానందం పొందుతున్నారు. కాలనీ వాసులకు నీటి సరఫరా నిలిచిపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంపై కౌన్సిలర్ చైర్మన్ కూసంపూడి మహేష్, కమీషనర్ రవిల దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు.

## టిఎస్ యూటిఎఫ్ జిల్లా కమిటీ ఎకగ్రీవం



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జిల్లా కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గత రెండు రోజులుగా పట్టణంలోని టీఎస్ యూటిఎఫ్ కార్యాలయంలో జిల్లా 6వ మహసభలు ఘనంగా నిర్వహించారు. ఈ మహసభలలో రానున్న రెండు సంవత్సరాల కాలానికి జిల్లా కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు పరిశీలకులుగా రాష్ట ఉపాద్యక్షులు చావా దుర్గాభవాని, ఎన్నికల అధికారిగా రాష్ట్ర కార్యదర్శి బి రాజు వ్యవహరించారు. నూతన అద్యక్షుడిగా షేక్ రంజాన్, ప్రదాన కార్యదర్శిగా పారుపల్లి నాగేశ్వరరావు, ఉపాద్యక్షులుగా బుర్రి వెంకన్న, షమీ, కోశాధికారిగా వల్లంకొండ రాంబాబు, కార్యదర్శులుగా వివి రామారావు, ఎం నర్సయ్య, డి నాగేశ్వరరావు, కె నిర్మలకుమారిలతో పాటు 119 మందిని. ఆఫీస్ బేరర్లుగా 19 మందిని, ఆడిట్ కమిటీ సభ్యులుగా 5గురిని ఎన్నుకున్నారు. మహాసభలలో పలు తీర్మానాలను ప్రవేశపెట్టగా కమిటీ సభ్యులు ఆమోదించారు. ఈ కార్యక్రమంలో సురేష్, రాందాస్, నాగూర్, ఉద్దండు, షరీఫ్, పద్మ, రోజా, రామకృష్ణ, కోటేశ్వరరావు, ఉమామహేశ్వరరెడ్డి, విజయ్‌కుమార్, సుదాకర్,అరవింద్, వెంకటేశ్వరరావు, రమణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మొదటి గురువు తల్లిదండ్రులే..




**ప్రజాపక్షం/సత్తుపల్లి :** విద్యార్దులకు తల్లిదండ్రులే మొదటి గురువులన్నారు మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబులు, సోమవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన అమ్మనాన్నలకు వందనం కార్యక్రమాని ముఖ్య అతిధులుగా మున్సిపాలిటీ చైర్మన్ కూసంపూడి మహేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులను గౌరవించినప్పుడే సమాజంలో మనకు గౌరవం, విలువ పెరుగుతాయన్నారు. ప్రతి విషయంలో మంచి చెడులను వివరిస్తూ కంటికి రెప్పలా కాపాడుతున్న తల్లిదండ్రులను వృదాప్యంలో దూరం చేసుకోవద్దన్నారు. దేవుడిచ్చిన ఆస్తి తల్లిదండ్రులని వారిని కాపాడుకుంటే దేవుడి మనికి అన్ని ఇస్తాడన్నారు. అనంతరం తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.

## జూలూరుపాడులో
## డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/జూలూరుపాడు:** మండలం లో కిడ్నీ వ్యాధిన పడి అధిక సంఖ్యలో డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని , జిల్లా కేంద్రంలో కొత్తగూడెం వెళితే బెడ్లు ఖాళీగా లేవని, ఖమ్మం జిల్లా కేంద్రానికి వెళ్లిన అదే పరిస్థితి నెలకొందని డయాలసిస్ బాధితులు ఇబ్బందులు పడుతున్న ఎవరు స్పందించడం లేదని సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, విమర్శించారు. జూలూరుపాడు మండలం నుంచి డయాలసిస్ పేషెంట్లు మండల వ్యాప్తంగా అధికంగా ఉన్నారని, సరైన సమయంలో డయాలసిస్ అందక గ్రామంలో ఇద్దరు చనిపోవడం జరిగిందని, ఆ గ్రామంలో కిడ్నీ వ్యాధిని పడిన బాధితులు అధిక సంఖ్యలో ఉన్నప్పటికీ వారిని పట్టించుకునే పరిస్థితి లేకపోయిందని, జూలూరుపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డయాలసిస్ కేంద్రం కోసం స్థానిక శాసనసభ్యులు రాందాస్ నాయక్ కృషి చేయాలని, ఈ మండలం నుంచి డయాలసిస్ పేషెంట్లను సకాలంలో వైద్యం అందించాలని కోరారు.

## దాతల సహకారంతో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ హైదరాబాద్ వారు ఆధ్వర్యంలో వారి సహకారంతో ప్రతిరోజు 240 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల నుంచి పేద విద్యార్థినీ విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు 60 రోజులపాటు పలు రకాల రుచికరమైన కూరలతో వడ్డించి అందిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరావు స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ వాలంటీర్ వరక రామారావు లు ఆధ్వర్యంలో ప్రతిరోజు పర్యవేక్షణ చేస్తూ మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారు. అనంతరం వారిని విద్యలో ప్రతిరోజు ప్రతి విద్యార్థిని పర్యవేక్షిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారు. పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న స్ఫూర్తి స్వచ్ఛంద సేవా సంస్థ వారిని విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందిస్తున్నారు.

## రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలుపుకోవాలి

**- ఎఐకెఎస్ జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు**




**ప్రజాపక్షం/ బోనకల్ :** ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం(ఎఐకెఎస్) ఖమ్మం జిల్లా కార్యదర్శి జక్కుల రామారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఎఐకెఎస్ జిల్లా సమితి పిలుపులో భాగంగా తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ ధర్నాలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులుతో కలిసి ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.2లక్షలు పంట రుణాలను మాఫీ చేస్తామని ప్రకటించి దశలవారీగా కొంత మందికి రూ.2లక్షలలోపు రుణమాఫీ చేశారని అన్నారు. జిల్లాలో ఇంకా అనేక మందికి రుణమాఫీ కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తాము కూడా కారణమని ఇదే సమయంలో రైతుల సమస్యలను పరిష్కరించడానికి పోరాడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి రైతులకు ప్రకటించిన హామీలన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ప్రజావాణిలో అధికారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సహాయ కార్యదర్శి ఆకెన పవన్, మండల సమితి సభ్యులు గుడిదే కృష్ణ, బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, చావా నాగయ్య,గుంపుల జయ రాజు, కొంగర భాస్కర్‌రావు, రైతులు గొల్లపల్లి కృష్ణారావు, నాగులుమీరా, షేక్.సోంద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి




**ప్రజాపక్షం/ తల్లాడ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా నాయకులు నల్లమోతు నర్సింహారావు డిమాండ్ చేశారు. ఎఐకెఎస్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా తల్లాడలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం రైతులతో కలిసి ధర్నా నిర్వహించి ప్రజావాణిలో సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందచేశారు. ఈసందర్భంగా ఆయతో పాటు సిపిఐ జిల్లా సమితి సభ్యులు మద్దోజు శ్రావణ్‌కుమార్ పాల్గొని మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని, రూ.2లక్షలు రుణమాఫీ ఎటువంటి షరతులు లేకుండా మాఫీ చేయాలని, రైతు భరోసా రూ.15వేలు వెంటనే ఇవ్వాలని, ప్రతిహామీని నెరవేర్చాలని, ధరణి లోటు పాట్లు సరిచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఓర్సు రమేష్, నాయకులు తమ్మారపు వెంకటేశ్వర్లు, రాయప్పా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలి

**ప్రజాపక్షం/చింతకాని :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలైన 2లక్షల రుణ మాఫీ,రైతు భరోసా అమలుచేయాలని కోరుతూ సీపీఎం పార్టీ,రైతు సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో సోమవారం చింతకాని మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి



పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రుణ మాఫీకి సంబంధించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డియాండ్ చేశారు. ప్రభుత్వం ప్రకటించిన రైతుభరోసా పెట్టుబడి క్రింద ఇచ్చే సహాయం కౌలు రైతులకు కూడా అందించాలన్నారు.ఈకార్యక్రమంలో పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి రాము,మండల కమిటీ సభ్యులు ఆలస్యం రవి,తోటకూరి వెంకటనర్సయ్య,జానకిరాములు,యజ్ఞనారాయణ, రమణ, బల్లి వరయ్య, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వాలి

**-మరణించిన రైతులకు,**
**పాస్ బుక్కులు లేని వారికి రుణమాఫీ చేయాలి**
**-రెండు పంటలకు ఎకరానికి**
**రూ. 15 వేలు సాయం అందించాలి**
**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్**




**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు పూర్తి అన్యాయం చేశారని రెండు లక్షల రుణమాఫీ చేయకుండా దసలవారీగా 2 లక్షల లోపు ఉన్న కొంత మంది రైతులకు మాఫీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను ఇబ్బంది చేస్తున్నారని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సంఘం (ఏఐకెఎస్) పిలుపుమేరకు సోమవారం రాష్ట్రవ్యాప్తంగా రెండు లక్షల రుణమాఫీ పై ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తాహసిల్దార్ కార్యాలయం ఎదుటనిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా తిరుమలాయపాలెం తాహసిల్దార్ కార్యాలయం వద్ద సిపిఐ (ఏఐకెఎస్) బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఎన్నికల ముందు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని, హామీ ఇచ్చి ఎన్నికల అనంతరం 2 లక్షల లోపు ఉన్న రైతులకు దశలవారీగా కొంత రుణ మాఫీ చేసి రెండు లక్షల ఉన్న రైతులకు రుణమాఫీ చేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని తెలిపారు. బ్యాంకుల్లో పంట రుణాలు రైతులు తీసుకొనగా ప్రభుత్వం రెండు లక్షల రుణమాఫీ చేస్తుందని భావించిన రైతులు రెండు లక్షల పైన ఉన్న నగదును బ్యాంకులలో చెల్లించారు. ఇటీవల ప్రభుత్వం రెండు లక్షలు రుణమాఫీ చేస్తున్నట్లు ప్రకటించి రాష్ట్రవ్యాప్తంగా రైతుల పేర్లను విడుదల చేయటంతో రెండు లక్షల ఉన్న రైతుల పంటలు రుణమాఫీ కాకపోవటంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి షరతులు లేకుండా వెంటనే రైతులకు రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అప్పు తీసుకున్న రైతు చనిపోయిన పాసుబుక్కులు లేకపోయినా వారికి కూడా రుణమాఫీ వర్తింపజేయాలని ఖరీఫ్, రబీ సీజన్లకు సంవత్సరానికి ఎకరానికి 15000 రూపాయల పెట్టుబడి సహాయాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. వరి పంటకే కాకుండా రైతులు పండించే ప్రతి పంటకు గిట్టుబాటు ధరితో పాటు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బత్తుల రాధా కృష్ణ, రైతు సంఘం నాయకులు ఎడ్లపల్లి శంకరయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పగిళ్ల వీరభద్రం, జిల్లా కార్యవర్గ సభ్యులు దంతాల బాలరాజు, మండల నాయకులు చాపల శ్రీనివాస్, తోట వెంకటేశ్వర్లు, ఇంటూరి వెంకటేశ్వరరావు, బత్తుల రంజిత్, బీఆర్ఎస్ నాయకులు పోలిపొంగు వెంకటేశ్వర్లు, గంటా కృష్ణ వీరభద్రం పాల్గొన్నారు.

## రూ.2లక్షల రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి

**-ఏఐకెఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి**
**-చింతకాని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**






**ప్రజాపక్షం/చింతకాని :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలైన 2లక్షల రుణమాఫీ,రైతు భరోసా అమలుచేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్రరైతు సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో సోమవారం చింతకాని మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధన్నా నుద్దేశించి ఏఐకెఎస్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీకి సంబంధించి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డియాండ్ చేశారు.రెండు లక్షల రుణమాఫీకి సంబంధించి ఎటువంటి షరతులు లేకుండా చేయాలని ప్రభుత్వం చెబుతున్న నూరుశాతం రుణ మాఫీ జరగలేదన్నారు. లక్షలాది మంది రైతులు రుణమాఫీ కోసం ఆశలు పెట్టుకున్నారన్నారని దానిని అమలు చేయాల్సిన భాధ్యత ప్రభుత్వానిదేనన్నారు. చనిపోయినవారికి ,పట్టాదారు పాసుపుస్తకంలేని వారికి సాంకేతిక ఇబ్బందులు ఉన్నవారికి రుణమాఫీ అమలు కాలేదన్నారు.ప్రభుత్వం ప్రకటించిన రైతుభరోసా పెట్టుబడి క్రింద ఇచ్చే సహాయం ఖరీఫ్ పూర్తయి రబీ ప్రారంభమైనా నేటికి రైతుభరోసా అందించలేదన్నారు.ప్రభుత్వం తక్షణం ఎటువంటి షరతులు లేకుండా రూ.2లక్షల రుణమాఫీ అమలు చేసి రెండు సన్లకు సంభంధించి రైతుభరోసా ఎకరానికి రూ.15000/అందిచాలన్నారు.వరికి బోనస్ అందరికి అందించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో మోడీ తెచ్చిన నల్లచట్టాలను తక్షణమే రద్దుచేయాలని స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలుచేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ అక్బర్ కువినతి పత్రం అందజేశారు.అంతకు ముందు స్థానిక సీపీఐ కార్యలయంల నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన న్విహించారు. ఈకార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు జమ్ముల జితేందర్‌రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు వేపూరి రవీంద్రబాబు, జిల్లా కోశాధికారి కూచిపుడి రవి,సీపీఐ మండల కార్యదర్శి పావులూరి మల్లిఖార్జునరావు,ఏఐకేఎస్ మండలాధ్యక్షుడు మ్యాం శ్రీను,వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పగిడిపల్లి ఏసు,నాయకులు తాళ్లూరి యాదగిరి,పదిమల వెంకటనర్సయ్య,గోగుల ఆది,బాలాజీరావు.నక్కనబోయిన కృష్ణ,పెరిక ప్రభాకర్,రాయల గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలి

**సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా**

**ప్రజాపక్షం/ఖమ్మం రూరల్ :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ మౌలానా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు సోమవారం ఖమ్మం రూరల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ




కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రెండు లక్షల రుణమాఫీ చేసినట్లు ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని ఆయన ఆరోపించారు. రెండు లక్షల లోపు రుణాలు ఉన్న పలువురు రైతులకు వివిధ కారణాల వల్ల రుణమాఫీ కాలేదని ఆయన తెలిపారు. నాల్గవ విడత రుణమాఫీకి సంబంధించి మూడు వేల కోట్లు ప్రభుత్వం విడుదల చేసినట్లు చెప్పడమే తప్పు నేటి వరకు రైతుల ఖాతాల్లో ఆ నగదు జమ కాలేదన్నారు. రైతు భరోసాకు సంబంధించి కూడా దసరా, దీపావళి, సంక్రాంతి అని తాత్సార్యం చేస్తుందన్నారు. వెంటనే రెండు లక్షల రుణమాఫీతో పాటు రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మిడికంటి చిన్నవెంకటరెడ్డి, రూరల్ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, చెరుకుపల్లి భాస్కర్, బానోత్ రాంకోటి, మామిడి సుదర్శన్‌రెడ్డి, ఏలూరి భాస్కర్‌రావు, పాసంగుల చందర్‌రావు, మామిడి శంకర్‌రెడ్డి, కొయ్య సీతయ్య, మిడికంటి పెద్ద వెంకటరెడ్డి, దండి రంగారావు, వెన్నం భాస్కర్, వెంపటి రాము, బాబు, అప్పారావు పాల్గొన్నారు.

## అర్హులైన రైతులకు వెంటనే రుణమాఫీ అమలు చేయాలి

**తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం ఆందోళన**







**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** అర్హులైన రైతులకు ప్రభుత్వం వెంటనే రుణమాఫీ అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పిలుపు మేరకు రఘునాథపాలెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు బాగం హేమంతరావు మాట్లాడుతూ.. రైతు రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం తప్పుడు ప్రచారం చేస్తుందని ఆయన ఆరోపించారు. రెండు లక్షల లోపు రుణాలు ఉన్న రైతులకు సంబంధించి కూడా ఎక్కువ మందికి రుణమాఫీ జరగలేదన్నారు. రెండు లక్షల లోపు రుణాలు ఉన్న రైతులకు సంబంధించి వివిధ కారణాలతో మాఫీ కాలేదన్నారు. నాల్గవ దఫా మూడు కోట్ల రుణమాఫీ చేసినట్లు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ ఇప్పటికీ రైతుల ఖాతాల్లో ఆ మాఫీ నగదు జమ కాలేదన్నారు. రైతు భరోసాకు సంబంధించి కాంగ్రెస్ ప్రభుత్వం వాయిదాలు వేస్తూ వస్తుందని వెంటనే రైతు భరోసా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్తంగా రైతాంగ ఉద్యమాలపై ప్రభుత్వాలు ఉక్కుపాదం మోపుతున్నాయన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో జరుగుతున్న రైతాంగ పోరాటంపై భాష్పవాయువు గోళాలు ప్రయోగించడం, లాఠీచార్జ్ చేయడం వెంటనే నిలిపివేయాలని హేమంతరావు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణం అర్హులైన ప్రతి ఒక్క రైతుకు సంబంధించి రుణమాఫీని తక్షణం అమలు చేయడంతో పాటు రైతు భరోసాను వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె జానిమియా, పగడాల మల్లేష్, సిపిఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, రైతు సంఘం మండలాధ్యక్షులు బాగం ప్రసాద్, చీనా, జామ్లా, లక్మా, మంగ్యా, సురభి శ్రీను, నాగా, రామలింగం తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

**తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా**




**ప్రజాపక్షం/వైరా:** షరతులు లేకుండా రైతులందరికి రుణమాఫి చేయాలని రైతులకు భరోసా కల్పించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దొండపాటి రమేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి పిలుపు మేరకు వైరా మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం వైరాతహశీల్దార్ కార్యాలయంముదు ధర్నా నిర్వించాఉ. ఈ సందర్భంగా దొండపాటి రమేష్, రావి శివరామకృష్ణ, తమ్మిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రైతులందరికి ఎటువంటి షరతులు లేకుండా తక్షణమే రుణమాఫి చేయాలని ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది రైతులు రుణమాఫి అవుతుందని ఆశతో ఉన్నారని, వెంటనే రుణ విముక్తి కల్పించాలన్నారు. రైతు భరోసా ఎకరానికి రూ.15వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వరికి బోనస్ అందరికి అందించాలని కోరారు. స్వామినాథన్ సిఫార్సుల అమలు చేసి రైతన్నని ఆదుకోవాలని, లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘంగా దశల వారి పోరాటాలకు సిద్ధమవుతున్నామని తెలిపారు. సాదాబైనామా ద్వారా రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వాలని, పంటల భీమా పథకాన్ని ఏర్పాటు చేసి అమలు చేయాలని, రైతులకు రూ.10లక్షల వరకు ఆరోగ్య భద్రతకార్డు ఇవ్వాలని, 50సంవత్సరాలు నిండిన రైతులకు రూ.5వేలు పెన్షన్ ఇవ్వాలని సబ్సిడీపై వ్యవసాయ ట్రాక్టర్ రైతులకు మంజూరు చేయాలని, ఎకరానికి పంట పెట్టుబడికి పావలా వడ్డీ మీద రూ.5లక్షల వరకు రుణాలు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు దొబ్బల కృష్ణ, మండల అధ్యక్షులు కొండా రామకృష్ణ, కార్యదర్శి బండారుపల్లి ముత్తయరైతు సంఘం మండల నాయకులు మిట్టపల్లి రాఘవరావు, గారపాటి అశోక్, మోటకొండ, చావా కుమార్, బండారు వెంకటేశ్వర్లు, తుత్పత్తి వెంకటేశ్వర్లు, బండారుపల్లి రవి పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి

**-సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ యర్రా బాబు**




**ప్రజాపక్షం/కొణిజర్ల :** రైతురుణమాఫి రైతు భరోసాను తక్షణమే అమలు చేయాలని సిపిఐ వైరా నియోజకవర్గ ఇన్‌చార్జ్ యర్రా బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం రైతురుణమాఫిని తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ రైతుసంఘం ఆధ్వర్యంలో కొణిజర్ల తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫి విషయంలో రైతులను నిరాశపర్చిందని అన్నారు. రెండులక్షలపైబడి రుణం ఉన్న రైతులకు కూడా రుణమాఫి చేస్తామని ప్రకటించి అసలు రెండు లక్షల లోపు ఉన్న రైతులకు కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. రైతుభరోసా విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నాన్చివేత ధోరణిని అవలంబిస్తుందని పేర్కొన్నారు. ఎటువంటి షరతులులేకుండా రెండులక్షలరుణమాఫిని అందరికి అమలుచేయాలని కుటుంబానికి రెండులక్షల పైగా ఉన్న రుణాలను రెండులక్షలవరకు మాఫి చేయాలని అన్నారు. రైతుభరోసాకింద ఇచ్చేపెట్టుబడి సాయం ఖరీఫ్ , రబీలకు కలిపి రూ 15 వేలు తక్షణమే అందించాలని అన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐరైతుసంఘం నాయకులు పివిరావు , స్వర్ణరమేష్ , తోటపల్లి సీతారాములు , తండు సోమయ్య, గడల శ్రీను , కొమ్మిన్ని వెంకయ్య, ఎస్‌కె సైదులు , కడప బాబు ,ఎర్ర కేశవులు , బండారు పుల్లయ్య, బండారు మల్లిఖార్జున్‌రావు , దడిపిన్ని వెంకటేశ్వర్లు , కొమ్మిన్ని నరసింహారావు, భాస్కర్, రాములు, ప్రసాద్, గొడ్డుగొర్ల గురవయ్య పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**ప్రజాపక్షం/ఏన్కూరు:** రైతులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా హామీలను నెరవేర్చాలని సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భం గా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జాగర్తమూడి రంజిత్‌కుమార్, తెలంగాణ



రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అమరనేని వీరభద్రం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎలాంటి ఆంక్షలు లేకుండా రూ.2లక్షల వరకు రుణాలను మాఫి చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. కాని దానిని పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు లేని వారికి, చనిపోయిన వారికి కూడా వర్తింపచేయలేదన్నారు. వారికి కూడా రుణమాఫిని అమలు చేయాలని కోరారు. తహశీల్దార్ లేకపోవడంతో వినతిపత్రాన్ని రికార్డు అసిస్టెంట్ భాస్కర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, రైతు సంఘం నాయకులు మాదినేని వెంకన్న, బోగినబోయిన నాగేశ్వరరావు కొమ్మిన్ని నర్సింహారావు, బసవయ్య, రమేష్, ఎల్లయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలి









**ప్రజాపక్షం/కారేపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు సంపూర్ణ రుణమాఫీ అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. సోమవారం కారేపల్లి తహసీల్దార్ కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించి అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈసందర్భంగా తాటి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సగం మంది రైతులకు రుణమాఫీ ఇవ్వకుండానే సంపూర్ణ రుణమాఫీ అంటూ ప్రభుత్వం ప్రకటించడం శోచనీయమన్నారు. రెండు లక్షల పైబడి రుణం ఉన్న రైతులకు సైతం రుణమాఫీ చేస్తామన్న ప్రభుత్వం రెండు లక్షల లోపు ఉన్న రైతులకు కూడా రుణమాఫీ కాలేదని ఆయన తెలిపారు. అర్హులైన ప్రతి పేదవానికి ఖాతాల్లో రూ 12వేలు జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తాతా వెంకటేశ్వర్లు, ఉంగరాల సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

**కామేపల్లిలో....**

సంపూర్ణ రుణమాఫీ కోరుతూ కామేపల్లిలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో సంపూర్ణ రుణమాఫీ కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. ఆందోళన కారులను ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు ఏపూరి లతాదేవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను వంచిందని ఆమె తెలిపారు. రుణమాఫీ అంటూనే ఇప్పుడు పూర్తి చేశామని ప్రకటిస్తున్నారని సగం మంది రైతులకు రుణమాఫీ జరగలేదన్నారు. రైతాంగ సమస్యలను పట్టించుకోని ఏ ప్రభుత్వం కూడా మనుగడ సాగించిన దాఖలాలు లేవని ఆమె తెలిపారు. రైతు రుణమాఫీని సంపూర్ణంగా అమలు చేయాలని, రైతు భరోసాను వెంటనే ఇవ్వాలని లతాదేవి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శతకోటి సత్యనారాయణ, సిరిపురం ప్రభాకర్, బండి శ్రీనివాస్, అమరబోయిన తిరపతయ్య, పుచ్చకాయల చిన్నవెంకటేశ్వర్లు, కోటయ్య, వెంకటకృష్ణ, ఎస్‌కె నయీమ్ తదితరులు పాల్గొన్నారు.

**కూసుమంచిలో...**

రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని రైతు భరోసాను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో కూసుమంచి తహసీల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం ధర్నా నిర్వహించారు. ధర్నాను ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం అధ్యక్షులు అజ్మీర రామ్మూర్తి మాట్లాడుతూ రుణమాఫీ చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. రైతులను తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణ రుణమాఫీ పేరుతో మోసం చేసిందన్నారు. ఇటీవల ప్రకటించిన మూడువేల కోట్ల రూపాయలు కూడా రైతుల ఖాతాల్లో జమ కాలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్‌లో రైతు బంధు ఇవ్వలేదని యాసంగిలో కూడా వాయిదాలు వేస్తుందని వెంటనే రైతుబంధును విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రైతు సంఘం నాయకులు మల్లేష్, నర్సింహా, శ్రీకాంత్, వీరబాబు, రామ్మూర్తి, మంగీలాల్, యాదగిరి, అరుణ, మాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యంతో సింగరేణి చెలగాటం

**-రాజుపేట, బాపనకుంట ప్రజలను కాపాడండి**
**-పేద ప్రజల పాలిట శాపంగా మున్సిపాలిటీ**
**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య**




**ప్రజాపక్షం/మణుగూరు:** సింగరేణి యాజమాన్యం రాజుపేట, బాపనకుంట ప్రాంత ప్రజల ఆరోగ్యాలతో చెలగాటం అడుతుందని. అక్కడి ప్రజలు నిత్యం దుమ్ముతో సహజీవనం చేస్తున్నారని, మణుగూరు మున్సిపాలిటీ రాయిగూడెం, అన్నారం, అనతారం, కొత్త కొండాపురం, శాంతి నగర్ ప్రాంత పేద ప్రజల పాలిటి శాపంగా మారిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయోధ్య అన్నారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాయలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మణుగూరు ఓసి వలన చుట్టు పక్కల ప్రాంతాల ప్రజలు అనే ఇబ్బందులకు గురి అవుతున్నారని, నిత్యం వందలాది లారీలు తిరగటం వలన ఇంటి పరిసరాలు నల్లటి దుమ్ముతో నిండిపోతున్నాయని, సింగరేణి బ్లాస్టింగ్ వలన దుమ్ము దూళి గాలిలో కలిసి ప్రజల ఆరోగ్యాలను అరిస్తుందని, దుమ్ము వలన అనేక మంది పేద ప్రజలుశ్వాసకోస వ్యాదుల బారిన పడి ఆర్ధికంగా నష్టపోతున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. సింగరేణి అధికారులకు ఎన్ని సార్లు విజ్ఞప్తి చేసిన నిర్లక్ష్య దోరణి అవలంబిస్తున్నారని,ఇప్పటికైనా ప్రభుత్వ అధికారుల స్పందించి సింగరేణి యాజమాన్యంతో సంప్రదించి ఈ ప్రాంత ప్రజలను మరో ప్రాంతానికి తరలించి వారి సమస్యలను పరిష్కరించాలని కొరారు.

**పేద ప్రజల పాలిట శాపంగా మున్సిపాలిటీ....**

మణుగూరు మున్సిపాలిటి పరిదిలోని బండారుగూడెం తప్ప అన్ని గ్రామాలులో పేద ప్రజలు ఎక్కువగా నివశిస్తున్నారని, చిన్నరాయి గూడెం, అన్నారం, అనంతారం,కొత్త కొండాపురం, శాంతి నగర్ ప్రాంతల్లో దళితులు , గిరిజనలు 70% మంది ప్రజలు నివశిస్తున్నారని, వీరు అందరు వ్యవసాయ కూలీలుగా జీవనం సాగిస్తున్నారని, సింగరేణి మూలంగా మణుగూరు ప్రాంత వ్యవసాయ భూములు లేక పోవటంతో ఉపాధి లేక అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఇక్కడి నుండి 20 కిలోమీటర్లు ఆటోలలో కూలీ పనులకు వెళ్ళుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మణుగూరు మున్సిపాలిటీ వలన ఈ ప్రాంత ప్రజలు ప్రభుత్వ పథకాలు అందుకొలేక పోతున్నారు, ఉపాధి హామీ పదకం లేక పేద ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఈ ప్రాంత విద్యార్ధులుకూడ అనేక ప్రభుత్వ పథకాలు అందుకోలేక పోతున్నారని అన్నారు. గతంలో మణుగూరు మున్సిపాలిటీ రద్దు చేస్తు కోర్టు ఇచ్చిన ఆదేశాలను సవాలు చేస్తు స్టేటస్‌కో స్టేను కొంత మంది వ్యాపారుస్తులు తెచ్చారని ఇప్పటికి ఈ స్టేపైనే మణుగూరు మున్సిపాలిటీగా కొనసాగుతుందని అన్నారు. జిల్లా కలెక్టర్ మణుగూరు ప్రాంతంలో పర్యటించి రాజుపేట, బాపన కుంట గ్రామ ప్రజల సమస్యను, మున్సిపాలిటీలో గ్రామల పేద ప్రజల అభిప్రాయాల మేరకు పంచాయితీ ఏర్పాటు సహకరించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సమఖ్య కార్యదర్శి మున్నా లక్ష్మి కుమారి, సిపిఐ పినపాక నియోజకర్గ కార్యదర్శి సరెడ్డి పుల్లా రెడ్డి,పట్టణ కార్యదర్శి దుర్యాగాల సుధాకర్ తదితురులు తదితురులు పాల్గొన్నారు.

# ఎల్లంకి నాగభూషణం మృతి బాధాకరం



**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం**



**ప్రజాపక్షం/పాల్వంచ:** సీపీఐ సీనియర్ నాయకులు, రైతు సంఘం మాజీ నియోజకవర్గం కార్యదర్శి ఎల్లంకి నాగభూషణం మృతి బాధాకరమని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం అన్నారు. ఆదివారం నాగభూషణం అనారోగ్యంతో పేట చెరువులోని తన స్వగృహంలో మృతి చెందారు. మృతి వార్త తెలుసుకున్న సిపిఐ, రైతు సంఘం నాయకులు పేట చెరువు చేరుకుని నాగభూషణం పార్ధివదేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, అంతిమ వీడ్కోలు పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తుది శ్వాస వరకు ప్రజల కోసం పని చేసిన అమరుల ఆదర్శంగా ప్రజా సమస్యలపై ఉద్యమాలు నిర్మించారని అన్నారు. ఎల్లంకి నాగభూషణం లేని లోటు కుటుంబానికే కాక పార్టీ కూడా తీరని లోటు అని అన్నారు. పేద గిరిజనుల పక్షాన అనేక పోరాటాలు నిర్వహించి పోడు పట్టాలు అందేందుకు , రైతాంగ సమస్యలపై అనేక సేవలు అందించారని గుర్తు చేశారు. త్యాగదనులు అందించిన ఎర్రజెండాని పాల్వంచ ప్రాంతంలో సగర్వాంగా నిలబేడదామనీ, కుటుంబ సభ్యులకు అండ కమ్యూనిస్టు పార్టీ ఉంటుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్ర నరేంద్ర కుమార్, పట్టణ కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు గుండు పిన్ను వెంకటేశ్వర్లు, ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, సిపిఐ, రైతు సంఘం నాయకులు శనగరపు శ్రీనివాసరావు, నరహరి నాగేశ్వరరావు, మన్నెం వెంకన్న, మాజీ కౌన్సిలర్ చెన్నయ్య, జకరయ్య, సత్యనారాయణ, జ్యోతుల రమేష్, ఎస్‌కే లాలా పాషా, ఎల్లంకి నాగభూషణం, కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెండ్యాల దశరథం మృతి



**-సందర్శించి సంతాపం తెలిపిన**
**సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.అయోధ్య**
**-కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుళ్ళూరు బ్రహ్మయ్య**

**ప్రజాపక్షం/మణుగూరు:** మణుగూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పెండ్యాల దశరథం మృతి చెందారు. విషయం తెలియగానే సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుళ్లూరు బ్రహ్మయ్య, సిపిఐ జిల్లా కార్య వర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరరావు, సిపిఐ అశ్వాపురం మండల కార్యదర్శి అనంతనేని సురేష్, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాల సత్యనారాయణ కార్యదర్శి సురేందర్ రెడ్డి, ఏఐటీయూసీ మణుగూరు మండల గౌరవ అధ్యక్షులు తోట రమేష్, భీమరాజు కృష్ణ, తోపుదు శీను మరియు లారీ ఓనర్స్ సభ్యులు పాల్గొని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అందరితో మంచిగా సౌమ్యంగా ఉండేవాడని ఆయన చనిపోవడం దురదృష్టకరమని, ఆయన ఎక్కడున్నా ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని అన్నారు. వారు కుటుంబ సభ్యులను ఓదార్చారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు, గుమస్తా సంఘం, బొగుముఠా, ఇతర అనేక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## భద్రయ్యు సిపిఐ నివాళి

**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురం మండలం చింతరాల క్రాస్ రోడ్ నివాసి వల్లపు భద్రయ్య గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా సోమవారం వారి దశదిన కర్మలకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వర్లు ఘటించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి మేలపుర సురేందర్‌రెడ్డి, రాయపూడి రాజేష్,ఈనపల్లి పవన్‌సాయి, కార్యకర్తలు,పాల్గొన్నారు.



## విద్యార్ధులకు బహుమతుల అందజేత



**ప్రజాపక్షం/పాల్వంచ టౌన్:** పాల్వంచ పట్టణానికి చెందిన శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు శనివారం ఖమ్మం పట్టణంలోని సర్దార్ వల్ల భాయ్ పటేల్ స్టేడియంను శ్రీ చైతన్య విద్యాసంస్థల జోనల్ గేమ్స్ నందు పాల్గొని ఖోఖో బాలికల జూనియర్ విభాగం నందు ద్వితీయ బహుమతి, క్యారమ్స్ బాలుర జూనియర్ విభాగం డబల్స్‌లో ద్వితీయ బహుమతి సాధించారు. ఈసందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు విద్యాసంస్థల ఛైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డిజిఎం చేతన్, ఏజీఎం జయప్రకాష్‌ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రమ్య, డీన్ మధు, సిఇంచార్జ్ నాగబాబు, పీఈటీలు కోటేశ్వరరావు, పూర్ణిమ, పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండలంలో రేషన్ గడువు పెంచాలి

**ప్రజాపక్షం/అశ్వాపురం :** మండల పరిధిలోని అన్ని పంచాయితీల్లో చౌక దుకాణాలలో ఇచ్చే రేషన్ బియ్యం గడువును పెంచాలని మాదిగ జెఏసి జిల్లా ఉపాధ్యక్షులు దేపంగి వెంకటరమణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బియ్యం 1 నుండి 15వ తేదీ వరకు ఇస్తున్నామని డీలర్స్ చెపుతున్నారని కానీ వాస్తవంగా ఈ 15రోజుల్లో సోమవారాలు, మీటింగులు పేరుతో కొన్ని రోజులు ఇవ్వటం లేదని , అత్యధికంగా గ్రామాలలో వ్యవసాయ ఆధారిత కుటుంబాలు ఉండటం వల్ల, నిత్యం రైతులు, కూలీలు వ్యవసాయ పనులకు వెళ్ళడం వల్ల కూడా లబ్దిదారులకు బియ్యం అందక నాన ఇబ్బందులు పడుతున్నారని, కావున బియ్యం ఇచ్చే గడువు పెచంఆలని కోరారు.

## పురాతన వీరభద్ర స్వామి ఆలయాన్ని సందర్శించిన బృందం



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** బూర్గంపాడు మండల పరిధిలోని మోతే పట్టినగర్ గ్రామంలో గోదావరి నది మధ్యలో ఉన్నటువంటి పురాతన వీరభద్రస్వామి ఆలయాన్ని రైన్ వాటర్ టీం, స్టూడియో పంప తంత్ర బృందాలు సందర్శించారు. ఈసందర్భంగా వీరభద్రస్వామి దేవాలయాన్ని ఆలయం యొక్క చరిత్రను, ప్రత్యేకల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముందుగా ఆలయానికి పడవ ద్వారా గోదావరి నది మధ్యకు చేరుకున్నారు. ఈసందర్భంగా రైన్ వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ సీఈవో కల్పనా రమేష్ మాట్లాడుతూ ఆదివాసి సంస్కృతి అనువుగా ఉన్న మండలాల్లోని గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలను అభివృద్ధి చేసి గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలు ఆచార వ్యవహారాలు ప్రాచుర్యంలోకి తీసుకొని వచ్చి, ప్రపంచానికి తెలిసే విధంగా చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డి, మండల పంచాయితీ అధికారి సునీల్ శర్మ, ఆర్ఐ ముత్తయ్య, కార్యదర్శులు బాలయ్య, ముత్తయ్య, ఏకేపీ సీసీలు, గ్రామ పంచాయితీ ఎంపిడబ్యూలు వెంకట నర్సయ్య, రామక్రిష్ణ, వెంకటేశ్వర్లు, బృందం సభ్యులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీలు ఇండ్ల ఎంపికలో రాజకీయాలకు అతీతంగా జరగాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు ప్రతి ఒక లబ్దిదారుడికి మంజూరు చేసి 5లక్షలలతో నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మిగిలి ఉన్న రైతు రుణాలను తక్షణమే రుణ మాఫీ చేయాలిన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు, పోడియం వెంకటేశ్వర్లు, మాలోతు రావూజ, ఊకంటి రవికుమార్, గుగ్గల ఆదినారాయణ, నిమ్మల మధు, మంచాల సారయ్య, కుంజా రామ్మూర్తి, గుగులోతు రవీందర్, సోయం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడిని ఢీకొట్టిన డీసీఎం వ్యాన్



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రోడ్డు దాటుతుండగా డీసీఎం వాహనం ఓ వృద్ధుడు ను ఢీకొట్టిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని తిరుమలాపురం గ్రామానికి చెందిన భూక్యా లాక్యా(60) అనే వృద్ధుడు సోమవారం రోడ్డు దాటుతుండుగా నేలకొండపల్లి నుంచి కోదాడ వెళ్తున్నడీసీఎం వ్యాన్ ఢీకొట్టింది. దీంతో తీవ్ర గాయాలైయ్యాయి. స్తానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. కాలుకు తీవ్ర గాయాలైయ్యాయి. ప్రస్తుతం ఖమ్మంలో చికిత్స పొందుతున్నారు.

# రేపటి నుంచి సిపిఎం జిల్లా మహాసభలు




-హాజరుకానున్న బివి రాఘవులు, తమ్మినేని
-వివరాలను వెల్లడించిన సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా

ప్రజాపక్షం/ఖమ్మం : సిపిఎం ఖమ్మంజిల్లా 22వ మహాసభలు ఈనెల 18, 19 తేదీల్లో సత్తుపల్లిలో జరుగనున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఈ మహాసభలకు 600 మంది ప్రతినిధులతో పాటు పలువురు పరిశీలకులు హాజరుకా నున్నారన్నారు. సోమవారం సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ మూడేళ్లకొకసారి పార్టీ సంస్థాగత నిర్మాణ రీత్యా మహాసభలు జరుగుతాయని ఈ మహాసభలలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ, నిర్మాణం తదితర విషయాలపై చర్చించనున్నట్లు ఆయన తెలిపారు. మహాసభలు నిర్వహించి నూతన నాయకత్వాన్ని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఎం పోలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, సాయిబాబా హాజరవుతారని ఆయన తెలిపారు. మహాసభల ప్రారంభానికి ముందు సత్తుపల్లి డివిజన్ కార్యాలయం నుంచి మహాసభల ప్రాంగణం వరకు ప్రదర్శన నిర్వహించనున్నట్లు నున్నా నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం జిల్లాలో 516 గ్రామశాఖలు పట్టణ, మండల, డివిజన్ మహాసభలను పూర్తి చేసుకుని నూతన కమిటీలను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సిపిఎం ఈ మహాసభల్లో ఉద్యమాల రూపకల్పన జరుగుతుందన్నారు. పోడు పట్టాల సాధనలోనూ సిపిఎం ముందు వరుసలో నిలిచిందన్నారు. రుణమాఫీ పూర్తి చేయడంలో ఈ ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఆయన తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, కళ్యాణం వెంకటేశ్వరరావు, బండి రమేష్, వై. విక్రం తదితరులు పాల్గొన్నారు.

# బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డు సాధించిన జగన్మోహన్ రెడ్డి

ప్రజాపక్షం/మణుగూరు రూరల్: న్యూఢిల్లీ ఆంధ్ర అసోసియేషన్ భవన్ లో నిర్వహించిన నేషనల్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మణుగూరుకు చెందిన శ్రీ విద్యాభ్యాస (పూర్వ బాల వెలుగు) పాఠశాల నిర్వాహకులు బండ జగన్ మోహన్ రెడ్డి కి దివంగత జాతీయ నేత కాన్షీ రామ్ సోదరీమణి బీబీ స్వరణ్ కౌర్ జీ, ఢిల్లీ శాసన సభ్యులు విశేష్ రవి జి, మునీర్ సింగ్ చేతుల మీదుగా బెస్ట్ సర్వీస్ సొసైటీ జాతీయ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాకృష్ణ మాట్లాడుతూ ఎస్ సి, ఎస్ టీ, బీసీ మరియు మైనార్టీల సాహిత్యాన్ని ముందుకు తీసుకుపోవటం కోసం బహుజన సాహిత్య అకాడమీ వారు ప్రతి ఏటా ప్రజా ఉద్యమకారులకు, సంఘ సేవకులకు, సామాజిక కార్యకర్తలకు, రచయితలకు, కవులకు మరియు స్వచ్ఛంద సంస్థలకు ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ అవార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. అవార్డు గ్రహీత బి జగన్మోహన్ రెడ్డి సేవలను ప్రత్యేకించి మణుగూరు సమీప గ్రామాలలోని వలస గొత్తి కోయల విద్యార్థులను, నిరుపేద గిరిజనుల గిరిజనేతరుల ,విద్యార్థిని విద్యార్థులను, బాల కార్మికులను చేరదీసి వారికి వసతి సౌకర్యంతో పాటు విద్యాబుద్ధులు నేర్పించి ప్రభుత్వ ప్రవేశ పరీక్షల ద్వారా ఉత్తీర్ణులైన విద్యార్థిని విద్యార్థులను గురుకుల పాఠశాలలో చేర్పించి వారి ఉన్నతికి పాటుపడుతున్న రెడ్డి నిస్వార్థ సేవలను గుర్తించి బెస్ట్ సర్వీస్ సొసైటీ




జాతీయ అవార్డును ప్రశంస పత్రాన్ని అందజేయడంతో పాటు అతిథుల చేత సత్కరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత బి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఈ జాతీయ అవార్డు తనలో ఆత్మస్థైర్యాన్ని, బాధ్యతలను మరింత పెంచిందని తెలిపారు. అదేవిధంగా తనకొచ్చిన అవార్డును అమ్మా నాన్నలకు అంకితం ఇస్తున్నట్లుగా జగన్మోహన్ రెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ యు సుబ్రమణియన్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎం గౌతమ్, సిద్ధార్థ సుమన్, ఏ ప్రవీణ్,రాష్ట్ర కోఆర్డినేటర్ హనుమాండ్ల విష్ణు, మరియు అవార్డు సెలక్షన్ కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యదర్శి నల్లా జ్యోతి, రెడ్డి బంధువు కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దర్జాగా అక్రమ వెంచర్లు

ప్రజాపక్షం/లక్ష్మీ దేవిపల్లి: లక్ష్మీ దేవిపల్లి మండల పరిధిలోని పలు పంచాయతీల్లో అక్రమ వెంచర్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. 1/70 చట్టం అమలులో ఉన్న దానిని తుంగలో తొక్కి రియల్ ఎస్టేటర్లు వారి ఇష్టానుసారంగా వ్యవసాయ భక్షేత్రాలను ప్లాట్లుగా మార్పి క్రయవిక్రయాలు భారీగా జరుపుతున్నారు. లక్ష్మీ దేవిపల్లి మండలం పూర్తి ఏజెన్సీ ప్రాంతం అయినప్పటికీ అధికారుల పర్యవేక్షణ లోపం వలన అక్రమ వెంచర్లు అధికంగా పుట్టుకొస్తున్నాయి. వ్యవసాయ భూములను వెంచర్లుగా మారుస్తున్నారు. మండల పరిధిలోని లోతువాగు పంచాయతీలోని వ్యవసాయ భూములపై రియల్ ఎస్టేటర్లు కన్నేశారు. వ్యవసాయ భూముల్లో ఎటువంటి అనుమతులు లేకుండా వెంచర్లు వేస్తూ క్రయవిక్రయాలు జరుపుతున్నారు. ఇదంతా జిల్లా కేంద్రానికి కకూత వేటు దూరంలో జరుగుతున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం పలు అనుమానాలకు తావిస్తుంది.



ఇప్పటికైనా సంబంధిత అధికారులు శాఖపరమైన చర్యలు తీసుకొని అక్రమాలే అవుట్ల దందాను నివారించుటకు తగు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

ప్రజాపక్షం/చింతకాని : అసెంబ్లీ శీతాకాల సమావేశాల నేపథ్యంలో తమ పెండింగ్ బిల్లులు మంజూరి చేయాలన్న డిమాండ్‌తో అసెంబ్లీ ముట్టడి తలపెట్టిన నేపథ్యంలో చింతకాని మండల బిఆర్ఎస్ మాజీ సర్పంచ్‌లను సోమవారం ఉదయం ముందస్తు అరెస్ట్ చేసి చింతకాని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మాజీ వైస్ఎంపీపీ గురిజాల హనుమంతరావు మాట్లాడుతూ మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్‌లు అప్రజాస్వామికమన్నారు.ఏడాదిగా బిల్లులు చెల్లించకుండా సర్పంచులను గోస పెడుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాడిన ఏడాది నుండి గ్రామపంచాయతీకి ఒక్క రూపాయి నిధులు ఇవ్వలేదన్నారు. తెలంగాణ పల్లెలను దేశానికి దర్పంగా నిలిపిందన్నారు. తక్షణమే పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అరెస్ట్ అయిన వారిలో లచ్చగూడెం ,నాగిలిగొండ,ప్రొద్దుటూరు మాజీ సర్పం




చ్‌లు గురిజాల ఝాన్సీ,చాట్ల సురేష్,తుడుం రాజేష్,మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు ఉన్నారు.

# సిపిఐ నాయకుడికి పరామర్శ



ప్రజాపక్షం/మణుగూరు రూరల్: సిపిఐ సీనియర్ నాయకులు మంగి వీరయ్య గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా సోమవారం కామ్రేడ్ మంగి వీరయ్య ఇంటికి వెళ్లి పరామర్శించి, కొద్దిసేపు ఆయనతో ముచ్చటించారు. సాబీర్ పాషా వెంట జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ ముత్యాల విశ్వనాథం, కామ్రేడ్ చంద్రగిరి శ్రీనివాసరావు, కామ్రేడ్ కమటం వెంకటేశ్వరరావు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కామ్రేడ్ వీసంశెట్టి పూర్ణచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# వాసిరెడ్డిని బుచ్చిరెడ్డిపాలెం మరవదు

ప్రజాపక్షం/ మధిర : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధులు, సిపిఐ సీనియర్ నాయకులు వాసిరెడ్డి వెంకటపతిని బుచ్చిరెడ్డిపాలెం మరవుదని సిపిఐ జిల్లా సమితి సభ్యులు యంగల ఆనందరావు అన్నారు. మండల పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం(నక్కలగరుబు) నందు వాసిరెడ్డి వెంకటపతి 29వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆనందరావు మాట్లాడుతూ తెలంగాణ భారతదేశంలో విలీనం కావడానికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని పోరాటం చేసిన వాసిరెడ్డి వెంకటపతి జనజీవన స్రవంతిలో కలిసిన తర్వాత కూడా ప్రజల కోసం పోరాటం గావించారన్నారు. మధిర నుండి అల్లీనగరం రోడ్డు వేయడానికి ఆయన దీక్ష చేసినట్లు గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలకు గాను నక్కలగరుబు గ్రామంలో ఆయన విగ్రహాన్ని ప్రజలు ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో యువత ముందుండాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది, ఆయన కుమారుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి లక్ష్మీ, ఎఐటియూసి డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఇరుముడి కార్యక్రమానికి హాజరైన మల్లు నందిని



ప్రజాపక్షం/ మధిర : మండల పరిధిలోని నిధానపురం గ్రామంలో సోమవారం జరిగిన అయ్యప్పస్వామి దీక్షాదారుల ఇరుముడి కార్యక్రమానికి అమ్మఫౌండేషన్ చైర్మన్, డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సతీమణి మల్లు నందిని హాజరయ్యారు. గ్రామంలోని 23మంది స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని గ్రామ మాజీ సర్పంచ్ బాదా కృష్ణారెడ్డి, మూర్తి గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మల్లు నందిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి వేమిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మల్లాది వాసు, పాటిబండ్ల సత్యంబాబు, కర్నాటి రామారావు, నిడమానూరు వంశీ, అద్దంకి రవికుమార్, దుంపా వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

# ఆది నుంచి మహిళలను బలహీనురాలిగా చిత్రీకరించారు..




ప్రజాపక్షం/వైరా: ఆది నుండి మహిళలను బలహీనురాలిగా చిత్రీకరించారని పురాణాలు, ఇతిహాసాలు, సనాత ధర్మం అన్నింటిలో శక్తిలేని వ్యక్తిగా ఇతరులపై ఆధారపడి జీవించే వారిగా మహిళలను ఒప్పించే ప్రయత్నం జరిగిందని వైరా మాజీ ఎంపిపి, స్టడీ సర్కిల్ కన్వీనర్ బొంతు సమత అన్నారు. సోమవారం వైరా సిపిఎం కార్యాలయంలో జరిగిన స్టడీ సర్కిల్‌లో మహిళలు హింసపై సమత మాట్లాడుతూ శివపార్వతుల కథలో కూడా పార్వతికి రక్షణగా పురుషుడు బొమ్మ తయారు చేసి పెట్టారని అక్కడ నుండి మహిళలు రక్షణకు పురుషులపై ఆధారపడి జీవించే విధంగా వ్యవస్థీకృతమై వేల సంవత్సరాలుగా వర్ధిలుతుందని సమత అన్నారు. మొత్తం సమాజంమహిళలపై హింసలో స్పందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్టడీ సర్కిల్ సభ్యులు బొంతు రాంబాబు, పారుపల్లి చంద్రశేఖర్, పారుపల్లి కృష్ణారావు, సుంకర సుధాకర్, తోట నాగేశ్వరరావు, చింతనిప్పు చలపతిరావు, వడ్లమూడి మధు, పాసంగులపాటి చలపతిరావు, మాడపాటి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొండెల రవిని అభినందించిన బొర్రా రాజశేఖర్



ప్రజాపక్షం/వైరా: పదవికి వన్నె తెచ్చేవిధంగా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మార్క్‌ఫెడ్ మాజి వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ అన్నారు. సోమవారం వైరా మండల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడిగా ఎన్నికైన గొండెల రవిని మర్యాదపూర్వకంగా బొర్రా రాజశేఖర్‌ను కలిశారు. ఈ సందర్భంగా బొర్రా రాజశేఖర్ శాలువాతో సన్మానించి మాట్లాడుతూ రవికి ఈ పదవి రావడం సంతోషదాయకమని, కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతిఒక్కరికి వారి కష్టానికి తగిన విధంగా పదవులు లభిస్తాయని పదవి రావడంతో పాటుగా బాధ్యతలు ఇంకా పెరుగుతాయని, వాటికి మరింత గుర్తింపు తెచ్చేవిధంగా సేవ చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కల్వ సుజాత, అభిమాన సంఘం వైరా నాయకులు గ్రంధి ప్రవీణ్, తాటికొండ రాము తదితరులు పాల్గొన్నారు.

# చెరువు భూముల్లో చేతులు మారిందెంత..?



- తెలంగాణలో చక్రం తిప్పిన నాయకులెందరు...?
- ఆంధ్రా డబ్బుతో ఆమ్యామ్యాలు అందుకున్న అధికారులెవరు..?
- చెరువుకు భూమిని ఇచ్చిన వారసులకు దక్కని కుంట భూమి



**ప్రజాపక్షం/సత్తుపల్లి :** మండల పరిధిలోని పాకలగూడెం పంచాయితీ లోని సత్యనారాయణపురంలోని సర్వే నంబర్ 133లో గల వెనుక కుంట చెరువులోని భూముల కబ్జా వెనుక బారీగానే చేతులు మారాయని, ఇందుకు తెలంగాణలో ఉన్న కొందరు నాయకులు చక్రం తిప్పినట్లు గ్రామస్థులు చెప్పుకోవటం విశేషం. ఆంధ్రా రైతుల నుండి డబ్బులు తీసుకున్న సదరు నాయకులు అప్పటి తహాశీల్దార్‌కు భారీగా ముడుపులు ముట్టచెప్పి చెరువు భూములను ఆంధ్రా రైతుల పేరుతో పట్టాలు ఇప్పించినట్లు అక్కడి రైతులు, గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. తాతల కాలం నాడు గ్రామస్థులు పోడు కోట్టిన 33 ఎకరాల భూమిని సాగు నీటి అవసరాల కోసం చెరువుగా మార్చారు. ఆనాటి నుండి 2014 వరకు 33 ఎకరాలలో సాగునీరందించిన చెరువు అనంతరం కొంచెం. కొంచెంగా కబ్జాగా గురి కాగా నేడు చెరువు 3 నుండి 5 ఎకరాలలో మాత్రమే విస్తరించింది. మిగిలిన భూమిలో మొక్కజొన్న, వరి,పామాయిల్ తదితర పంటలు సాగవుతున్నాయి, వీటికి రైతుబంధు కూడా అందుతుండటం విశేషం. సాగునీటి అవసరాలకు చెరువును అందించిన వారి, వారసులకు కుంట భూమి కూడా దక్కకపోవటం పలు అనుమానాలకు తావిస్తుంది. సత్యనారాయణ పురంలో ఉంటున్న కొందరు వారసులు సర్వే సమయంలో పాత రికార్డులను పరిగణలోకి తీసుకోవాలని నాటి తహశీల్దార్‌ను కోరినా వాటిని పట్టించుకోకుండా అంధ్రా రైతులకు చెరువు భూములను దారాదత్తం చేశారు. ప్రస్తుతం ఆ గ్రామంలో ఎకరం రూ.30 లక్షల నుండి రూ.40 లక్షల వరకు పలుకుతుందని గ్రామస్థులు తెలుపుతున్నారు. చెరువు భూములకు రికార్డులు ఇచ్చిన అధికారిని, వారికి సహకరించిన నాయకులపై స్థానిక మంత్రులు చర్యలు తీసుకుని గ్రామస్థులకు న్యాయం చేయాలని సత్యనారాయణపురం గ్రామస్థులు. రైతులు కోరుతున్నారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల వివక్ష తగదు

- జీతాలు పెంచకుంటే సింగరేణి డేను బ్లాక్‌డేగా నిరసనలు జరుపుతాం
- సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్





**ప్రజాపక్షం/కొత్తగూడెంటౌన్:** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోగా కోల్ ఇండియా వేతనాలు ఇస్తామని హామీలు ఇచ్చి అమలు చేయకపోవడం సింగరేణి కార్మికులపై వివక్షత చూపడం ఎంతవరకు సరికాదని, సింగరేణి యాజమాన్యాన్ని కాంగ్రేస్ ప్రభుత్వాన్ని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం జరిగిన సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పని ప్రాంతాల్లో జరిగిన సభలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఎస్‌సికెఎస్ రాష్ట్ర అద్యక్షులు దూలం శ్రీనివాస్ మాట్లాడుతూ పర్మినెంట్ కార్మికుల మాదిరిగా పనిచేస్తూ సింగరేణి అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వస్తున్న లాభాల బాటలో తమవంతు కీలకపాత్ర పోషిస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు జీతాలు పెంచకుండా వారి జీతాలతో చెలగాటమాడటం సరైంద కాదన్నారు. జీతాలు పెంచుతామని ఈఎస్ఐ, అమలు చేస్తామని, 7వ తారీఖు లోపే జీతాలు చెల్లిస్తామని, అన్ స్కిల్డ్, సెమిస్కిల్డు, హైస్కూల్డు వేతనాలను సమీక్ష చేసి నైపుణ్యం గల కాంట్రాక్ట్ కార్మికులకు వారి వేతనాలు పెంచుతామని చెప్పి సంవత్సరాలు గడిచిపోతున్నా ఇంతవరకు ఎటువంటి జీతాలు పెంచలేదని ఆయన అన్నారు. సింగరేణి గుర్తింపు సంఘంలో ఎన్నికల్లో గెలిచిన సంఘాలు, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం సంవత్సర కాలం అయినప్పటికి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పరిష్కారంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జీతాల్లో తేడా, వైద్యం అందించడంలో తేడా,పని గంటల్లో తేడా, లాభాల వాటాల్లో తేడా చూపిస్తూ అనేక షరతుల్లో ఒకే కుటుంబం అంటూ అనేక రకాల తారతమ్యాలను సృష్టించి వివక్షత గురిచేస్తున్న సింగరేణి యాజమాన్యం కాంగ్రేస్ ప్రభుత్వ వైఖరికి నిరసనగా డిసెంబర్ 23న నిరసన దినాలుగా తెలపాలని సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం ఎస్‌సికెఎస్ పిలుపునిచ్చిందని ఆయన అన్నారు. ప్రతి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుడు విధిగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమాల్లో పాల్పంచుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బ్రహ్మాచారి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు భూక్యా రమేష్, వినయ్, నిర్వాసితుల సంఘం జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్పల ఇరుముడి



**ప్రజాపక్షం/పాల్వంచ:** కేశవాపురంజగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనక దుర్గ దేవస్థానము(పెద్దమ్మగుడి) నందు అయ్యప్ప దీక్షపరుల ఇరుమూడి కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. కేశవాపురంజగన్నాధపురం గ్రామంలోని 83 మంది అయ్యప్ప దీక్షపరులు ఈ ఇరుముడి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం లక్ష్మీ పురమునకు చెందిన జెసిబి ఉపేందర్ చే అయ్యప్పదీక్షపరులకు, 1500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్ రజనీకుమారి ఆదేశాల మేరకు ఏర్పాటు చేశారు.

# ప్రమాదకర గుంతలతో ఇబ్బందులు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరులోని సబ్ రిజిస్టర్ కార్యాలయం ఎదురుగా, ఎన్ ఎస్పి మీసేవ ఎదురుగా గుంతలు తవ్విఉండటంతో ప్రధానంగా ప్రభుత్వ సేవలు ప్రజలకు ఉపయోగపడే ప్రధాన కేంద్రాల వద్ద ప్రమాదకరమైన గుంటలు ఉండటంతో ప్రజల పాట్లు పడుతున్నారు. మీసేవ వద్దకు కులం, ఆదాయం, ప్రభుత్వ సేవలు వినియోగించుకునేందుకు అనునిత్యం మండల ప్రజలు వెళ్తూ పోతూ ఉంటుంటారు. అదేవిధంగా సబ్ రిజిస్టర్ కార్యాలయం వద్దకు కల్లూరు, తల్లాడ మండలాలకు చెందిన ప్రజలు పలు రిజిస్ట్రేషన్ కొరకు వస్తూ సేవలను వినియోగించుకుంటూ ఉంటారు. అనేక అవసరాల కోసం ప్రభుత్వ సేవలను వినియోగించుకుని ప్రతిరోజు అనుదినము సేవలు కొరకు వస్తూ పోతూ ఉంటుంటారు. అదే సమయంలో జాతీయ రహదారి కావున వాహనాలు కూడా రాకపోకలు సమయంలో అదుపు తప్పే అవకాశం ఉన్నందున ఆలోచించి త్వరగా గుంతలను పూడ్చాలని ప్రత్యేక అధికారిని, పంచాయతీ కార్యదర్శిని ప్రజల కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ అధికారి నాగేశ్వరరావును వివరణ కోరగా గృహ యజమానులకు నోటీసులు ఇచ్చి తదుపరి చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు.

# మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో కట్ల రంగన్న జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** వైరాలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో టిపిసిసి కార్యదర్శి కట్ల రంగన్న జన్మదినేడుకలు ఘనంగా నిర్వహించారు. వైరాలోని కట్ల రంగార నివాసానికి వచ్చిన మున్నూరు కాపు సభ్యులు ఆయన నివాసంలో జన్మిన కేక్‌ను కట్ చేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. కట్ల రంగారావు నిండు నూరేళ్ళు ఆరోగ్యంగా ఉండి మరెన్నో ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించార. ఈ వేడుకల్లో పాల్గొన్న మున్నూరు కాపు సోదరులు రేచర్ల నాగేశ్వరరావు, మాదినేని ప్రసాద్, మాదినేని లక్ష్మ ణ్, రేచర్ల సత్యం, రేచర్ల పుల్లయ్య, రేచర్ల రాముడు, మూల దుర్గాప్రసాద్, ముదిగొండ మహేష్, పులి కృష్ణార్జున్‌రావు, కట్ల నాగరాజు, కట్ల సంతోష్, పోశం శ్యామ్, మాదినేని సత్యనారాయణ, రేచర్ల శ్రీకాంత్, పాశం రవికృష్ణ, రేచర్ల సైదులు, రేచర్ల సతీష్, రేచర్ల చిన్న విశ్వనాధం, రేచర్ల పెద్ద విశ్వనాధం, నిమ్మల రాము, రాయి హుస్సేన్, దేవిశెట్టి మనదీప్, ఆది శ్రీకాంత్, ముదిగొండ సురేష్, రేచర్ల రాము, బండ్ల కృష్ణ పాల్గొన్నారు.

# కాల్వ సుజాత అభిమాన సంఘం ఆధ్వర్యంలో కట్ల రంగారావు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/వైరా:** ఆర్వవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అభిమాన సంఘం ఆధ్వర్యంలో సోమవారం పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు జన్మదిన వేడుకలను కట్లల రంగారావు నివాసం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనుమోలు భాస్కర్‌రావు, గ్రంధి ప్రవీణ్, రాము, మాజీ మార్కెట్ చైర్మన్ బిడికె.రత్నం తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీని చాటుకున్న లైన్‌మేన్ కర్లకంటి



**ప్రజాపక్షం/వైరా:** వైరా టౌన్ లైన్‌మేన్ కర్లకంటి శ్రీనివాసరావు విధి నిర్వహణలో ఉండగా సాయంత్రం నాలుగు గంటల సమయంలో బ్రాహ్మణపల్లి సమీపంలో రూ.15వేల టచ్ మొబైల్ రోడ్డు ప్రక్కన పడి ఉందని గమనించి ఆ మొబైల్‌ను తీసుకొని సంబంధిత వారికి ఫోన్ చేసి అడ్రస్ తెలుసుకొని వారికి వైరా పోలీస్ వారి సమక్షంలో వారికి అందించే లైన్‌మేన్ శ్రీనివాసరావు నిజాయితీని చాటుకున్నాడు.

# ఫ్లోర్ లీడర్‌గా జమలయ్య నియామకం



**ప్రజాపక్షం/కొత్తగూడెంటౌన్:** కొత్తగూడెం పట్టణంలోని 8వ వార్డు కౌన్సిలర్‌గా 2020న జరిగిన ఎన్నికల్లో జమలయ్య గెలుపొందారు. ఆయన నాటి నుండి నేటి వరకు జరిగిన పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ తనకంటూ ఓ ప్రత్యేకతను సంతరించుకున్నారు. కంచర్ల జమలయ్య నాడు ఆటో డ్రైవర్‌గా జీవితాన్ని ప్రారంభించి నేడు మున్సిపాల్ ఫ్లోర్ లీడర్‌గా ఎన్నికకావడం పట్ల కొత్తగూడెం పట్టణంలోని 8వ వార్డు ప్రజానీకం హర్షం వ్యక్తం చేశారు. సిపిఐ పార్టీలో కార్యకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించి నేటి వరకు పార్టీ నాయకుల ఆండదండలతో ప్రజాప్రతినిధిగా ఎదిగారు. సిపిఐ పార్టీ పక్షాన మున్సిపాల్ సభాపక్ష నాయకునిగా నియామక పత్రం అందజేసిన కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుకు సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ సాబీర్‌పాషాకు ఆయన ఓ ప్రకటనలో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం నియామక పత్రాన్ని కొత్తగూడెం మున్సిపాల్ కమీషనర్‌కు తన తోటి కౌన్సిలర్ల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు ధర్మరాజు, చారి, బోయిన విజయ్, యూసుబ్, భూక్యా శ్రీనివాస్, మాజీ ప్రజాప్రతినిధులు మునిగడప వెంకన్న, మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెంట్యాల సైదేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటు : కొండబాల



**ప్రజాపక్షం-చింతకాని :** బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెంట్యాల సైదేశ్వరరావు మృతి పార్టీకి తీరని లోటని బిఆర్ఎస్ నేత మధిర మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు పేర్కొన్నారు.ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన సీనియర్ బారాస నాయకులు పెంట్యాల సైదేశ్వరరావు దశదిన కర్మ కు మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు,జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సైదేశ్వరరావుతో తనకున్న సాన్నిహిత్యాన్ని గుర్తుచేస్కున్నారు. నివాళులర్పించిన బారాస మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య,మాజీ వైస్ఎంపీపీ గురిజాల హనుమంతరావు,పార్టీ మండల కార్యదర్శి బొడ్డు వెంకటరామారావ్ను, నాయకులు మంకెన రమేష్,గడ్డం శ్రీను,వేముల నర్సయ్య,సొసైటీ డైరక్టర్ నన్నక కోట య్య, మాజీ ఎంపీటిసి పెంట్యాల భారతమ్మ,మాజీ సర్పంచ్ చాట్ల సురేష్,చాట్ల భగవాన్,తదితరులు ఉన్నారు.